


HAPPY Independence DAY

# క్రైమ్ మిర్రర్ ®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

ఆదివారం 25-1-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# గుంతలు తీశారు... పూడ్చడం మరిచారు

- ఆదర్శ పాఠశాలకు వెళ్లే దారిలేక విద్యార్థుల ఇబ్బందులు...
- సర్వీస్ రోడ్డుపైన ఇబ్బంది పడుతున్న వాహనదారులు...



2లో

## భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్ నగరంలో అత్యంత రద్దీ ప్రాంతమైన నాంపల్లిలోని ఓ ఫర్నిచర్ షాపు ఉన్న భవనంలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. షోరూమ్ గోడౌన్‌లో ఒక్కసారిగా చెలరేగిన మంటలు నిమిషాల వ్యవధిలోనే భవనం మొత్తానికి వ్యాపించడంతో వాటిని అదుపు చేయడానికి రెస్క్యూ బృందాలు చాలా శ్రమించాల్సి వచ్చింది. నాంపల్లి చిరాగ్ అలీలేన్‌లో ఉన్న ఐదంతస్తుల సాయి విశ్వాస్ చాంబర్స్ భవనంలోని బచ్చాస్ ఫర్నిచర్ క్యాసిల్‌లో మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. నాలుగు అంతస్తుల భవనంలోని గ్రౌండ్‌ఫ్లోర్‌లో ప్రమాదం జరగగా అక్కడి నుంచి మంటలు పైన ఉన్న నాలుగు అంతస్తుల వరకు వేగంగా వ్యాపించాయి.



## రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పథకం2025-26 కింద 50 శాతం రాయితీపై వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, జౌళి, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి జె. బాపు రావు, ఉద్యాన అధికారి సునీల్ తో కలిసి లబ్ధిదారులైన రైతులకు 66 లక్షల విలువ గల వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ ద్వారా రైతులపై శ్రమ భారం తగ్గడంతో పాటు సాగు ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకే రాయితీలతో ఆధునిక యంత్రాలను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డివిజన్ ఏడీఏ ఎన్. రమేష్, మహాదేవపూర్ డివిజన్ ఏడీఏ శ్రీపాల్, జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, రైతులు, యంత్ర పరికరాల సరఫరాదారులు తదితరులు పాల్గొన్నారు.



# తాజ్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్





**భువనగిరి, జనవరి 24 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో తాజ్పూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ 2026 ను గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూడ గ్రామ స్థాయిలో ఇలాంటి క్రీడా టోర్నమెంట్లు నిర్వహించడం ఎంతో అభినందనీయం అని తెలిపారు. ప్రస్తుత యువత మద్యానికి, డ్రగ్స్‌కు బానిసలు కాకుండా క్రీడల వైపు మొగ్గు చూపితే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నైపుణ్యం మరియు ఫిట్‌నెస్‌ను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అలాగే ప్రతి సంవత్సరం ఆగస్టు 29వ తేదీని జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. హాకీ దిగ్గజం, “విజార్డ్ ఆఫ్ హాకీ”గా పేరుగాంచిన మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తారని వివరించారు. తాజ్పూర్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడూ విన్నర్‌లాంటివారేనని పేర్కొన్న సీఐ చంద్రబాబుడ గెలిచినా, ఓడినా మన గ్రామ యువతే కావడంతో గ్రామ గెలుపే ముఖ్యమన్నారు. క్రికెట్ టీమ్ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# జాన్ పహాడ్ దర్గా సర్వమత సమ్మేళనానికి ప్రతీక

**రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజస్ శాఖ మంత్రి అజారుద్దీన్**



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** జాన పహాడ్ దర్గా సర్వ మత సమ్మేళనానికి ప్రతీక అని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజస్ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. పాలకవీడు మండలం జాన పహాడ్ దర్గాను మంత్రి శనివారం దర్శించుకున్నారు. ఆనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ శుక్రవారం ఉర్స్ జరిగింది, శనివారం ఆయన జియారత్ (దర్శనం) కోసం వచ్చానని ఇక్కడ ఉండటం నాకు చాలా సంతోషంగా ఉంది. ఇక్కడికి అన్ని వర్గాల ప్రజలు వస్తారని హిందూ, ముస్లిం, సిక్కు, క్రైస్తవ... అందరూ ఇక్కడికి వచ్చి తమ మొక్కులు తీర్చుకుని వెళు ంటారని తెలిపారు. మీ అందరి మధ్యకు రావడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చిందని అల్లా దయవల్ల అవకాశం దొరికితే మళ్ళీ వస్తానని, నేను కోరుకునేది ఒక్కటేనని మీరందరూ ఇక్కడ కలిసిమెలిసి ఉండాలని మంచి పనులు చేయాలని అన్ని వర్గాలు కలిసి ఉంటేనే పని బాగా జరుగుతుందని ఇక్కడికి బయటి నుంచి కూడా చాలా మంది వస్తుంటారని ఇది చాలా పెద్ద దర్గా షరీఫ్, ఇక్కడ గొప్ప మహనీయులు (బుజుర్గాన్-ఏ-దీన్) కొలువై ఉన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన వారందరికీ నా శు భాకాంక్షలు తెలిపినారు. ఈ ఉర్స్ ప్రతి ఏటా చాలా బాగా జరుగుతుంది, ఇన్షా అల్లాహ్ వచ్చే ఏడాది కూడా ఇంకా బాగా జరుగుతుందని ఆశిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ శ్రీనివాసులు, డి ఎస్ పి ప్రసన్న కుమార్, మైనార్టీ సంక్షేమ అధికారి నరసింహ రావు, తహసీల్దార్ కమలాకర్, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహబూబ్, ముజవర్ జానీ బాబా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్‌కు నూతన ఉత్సాహం

**ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ సుతారి లక్ష్మన్ బాబు, మంధేన వెంకటేష్**

**రామగుండం, జనవరి 24(క్రైమ్ మిర్రర్):** రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ సమర్థ నాయకత్వంలో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యతతో ముందుకు సాగుతున్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీని సమర్థవంతంగా నడుపుతూ, రామగుండం ఎమ్మెల్యేగా అభివృద్ధికి బాటలు వేస్తున్న రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ నాయకత్వంతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోందన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తూ చిత్తశుద్ధిని చాటుతోందని తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి ప్రజల మద్దతు రోజు రోజుకు పెరుగుతోందన్నారు. గత పదేళ్ల పాటు అధికారంలో ఉన్న అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) ప్రభుత్వ పాలనలో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ఉద్యోగ నియామకాల విషయంలో చేసిన నిర్లక్ష్యాన్ని యువత మరచిపోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తూ వారి నిరాశను దూరం చేసిందన్నారు. మహిళలకు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, రైతులకు రుణమాఫీ, రైతు బంధు, తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలతో ప్రజల మద్దతు పొందుతోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపిస్తోందని తెలిపారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులకే ప్రజలు పట్టం కడతారని వారు ధీమా వ్యక్తం చేశారు.

# గుంతలు తీశారు... పూడ్చడం మరిచారు



**చౌటుప్పల్.జనవరి 24.క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో లక్కారం గ్రామంలోకి వెళ్లే సర్వీస్ రోడ్డులో తెలంగాణ ఆదర్శ పాఠశాలను ముందర నుండి సర్వీస్ రోడ్డు మీదుగా నీటి పైపులు వేయడానికి గుంతలను తీశారు. రోజుల తరబడి పూడ్చకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, రైతులు ఆ దారి గుండా వెళ్లలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిత్యం రద్దీగా ఈ సర్వీస్ రోడ్డుపైన తిరిగే ప్రజలకు సర్వీస్ రోడ్డుపై తీసిన గుంతలు ప్రాణసకటంగా మారింది. ఈ సర్వీస్ రోడ్డులో అక్కడక్కడ వీధిలైట్లు కూడా లేకపోవడంతో చీకటి పడితే ఈ సర్వీస్ రోడ్డుపైన వాహనాలపై ప్రయాణం చేయాలంటే వాహనదారులు జంకుతున్నారు. గుంతలు తీసి వెంటనే పైపులు వేసి పూడ్చి వేయాల్సిన సదరు కాంట్రాక్టర్ గుంతలను గాలికి వదిలివేయడంతో ఆ దారిగుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోజు నరకయాతన అనుభవిస్తున్నారు. నిత్యం ఈ సర్వీస్ రోడ్డుపైన రాకపోకలు సాగిస్తున్న స్థానిక నాయకులు కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గుంతలను పూడ్చకపోవడంతో ఆ దారి గుండా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తూ వెంటనే గుంతలను పూడ్చే విధంగా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను, నాయకులను కోరుతున్నారు.

# పలు కుటుంబాల్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**రామడుగు, జనవరి 24(క్రైమ్ మిర్రర్):** రామడుగు మండల కేంద్రంలోని చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇల్లు ధ్వంసం అయింది ఉత్తమ్ అంజలి అశోక్ శనివారం రోజున పరామర్శించి ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలను అందజేశారు బాధిత కుటుంబాలకు ,గంటే వీరేశం ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించగా ఆర్థిక సహాయం కింద పదివేల రూపాయలు అందజేశారు. రాగం నరసయ్య కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు & మామిడి రాజేశం అనారోగ్యంగా బాధపడుతున్న విషయాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రమర్శించారు. పాల్గొన్నవారు రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్ రామడుగు ఎస్ఐ రాజు రెవెన్యూ సిబ్బంది మరియు కరెంట్ హెల్పర్ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ శీను నీలం లక్ష్మణ్ పొన్నం మల్లేశం గాదం మాణిక్యం రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన సూరారం రాములు అనారోగ్యంతో ఇటీవల మరణించగా పేద కుటుంబానికి చెందిన వారు అని గ్రామస్తులు ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డికి సమాచారం తెలుపగా వెంటనే ఏ జే ఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో సమకూర్చిన 5,000/వేల రూపాయలను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, సాయి, పోలేపాక శంకర్, పోలేపాక సాయిలు, గోపాల్, లింగస్వామి, జనగంనాగేష్, సూరారం మధు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర: మంత్రి వివేక్ వెంకటస్వామి

- చెన్నూరులో నూతన సర్పంచులతో సమీక్షా సమావేశం
- కాంగ్రెస్‌లో చేరిన పలువురు సర్పంచులు
- అభివృద్ధి పనులపై దిశానిర్దేశం చేసిన మంత్రి

**చెన్నూర్ జనవరి 24 (క్రైమ్ మిర్రర్):** గ్రామస్థాయిలో సమగ్ర అభివృద్ధి సాధించడంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు కీలక బాధ్యత వహించాలని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. శనివారం చెన్నూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని నూతన సర్పంచులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి. అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందేలా చూడాలని గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని, వాటిని పారదర్శకంగా వినియోగించాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చెన్నూరు మండలానికి చెందిన పలువురు నూతన సర్పంచులు మంత్రి వివేక్ వెంకటస్వామి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు నూతనంగా ఎన్నికైన సర్పంచులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ధనిక్ భారత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

- పరీక్షలను భయపడకుండా ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలి: బాలలత మల్లవరపు

**రామకృష్ణాపూర్ జనవరి 24 (క్రైమ్ మిర్రర్):** పరీక్షలు అనగానే భయపడకుండా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొన్నప్పుడే విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించగలరని ప్రముఖ విద్యావేత్త, హైదరాబాద్‌కు చెందిన ధనిక్ భారత్ విద్యాసంస్థల డైరెక్టర్ బాలలత మల్లవరపు అన్నారు. శనివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎం.వి.ఆర్ గార్డెన్‌లో మంచిర్యాల ప్రాంతంలోని ప్రైవేట్ పాఠశాలల 9వ, 10వ తరగతి విద్యార్థుల కోసం ధనిక్ భారత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక మోటివేషనల్ అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సుమారు 1500 విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలలత మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు అనవసర ఆందోళనకు గురికావద్దని సూచించారు. ఒత్తిడిని పక్కనపెట్టి ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే విజయమే లక్ష్యంగా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యంగా పాత ప్రశ్నాపత్రాలను సాధన చేయడం ద్వారా పరీక్షా విధానంపై అవగాహన పెరిగి, భయం తొలగి ధైర్యం పెరుగుతుందని పేర్కొన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, ఏఐ, మెటావర్స్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం కూడా సమానంగా అవసరమని ఆమె స్పష్టం



చేశారు. విద్యార్థులు చిన్న వయస్సు నుంచే ఉన్నత ఆశయాలను పెంపొందించుకుని, ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు వంటి ఉన్నత లక్ష్యాల సాధనకు ఇప్పటి నుంచే పునాదులు వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారిని రాష్ట్రాభివృద్ధికి తోడ్పడే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే తమ సంస్థ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ సదస్సులో మంచిర్యాల పట్టణానికి చెందిన పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసేలా ఇలాంటి కార్యక్రమం నిర్వహించడంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ధనిక్ భారత్ డైరెక్టర్లు విక్రమ్ అజయ్, విక్రమ్ సురేంద్రబాబు, గిరిబాబు, ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడు ఉస్మాన్ పాషా పాల్గొన్నారు.

## ఆడపిల్లలపై వివక్షతలేని సమాజాన్ని నిర్మించాలి : సర్పంచ్ రమాదేవి

- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికల దినోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** ఇంటికి దీపం ఆడపిల్ల అని సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్ అన్నారు.. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల విద్యార్థినీలతో సమావేశం నిర్వహించారు..సమాజం పట్ల అవగాహన కల్పించారు. వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన మహిళల గురించి తెలియజేయడం మరియు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఏ విధంగా ఎదుర్కోవాలో, పౌష్టికాహారం లోపంతో ఎదుర్కొనే సమస్యల గురించి ఎలాంటి పౌష్టికాహారం తీసుకోవాలో సూచించారు. సర్పంచ్ పాలకూరి రమాదేవి మాట్లాడుతూ సమాజానికి వెలుగు ఆడపిల్ల అని, ఆడపిల్లలపై



వివక్షత లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.. సిడిపిఒ లావణ్య , ఐసిడిఎస్ సూపర్వైజర్,, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ప్రసాద్ , మహిళా ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ఆత్మకూరు(ఎం)ఎస్ హెచ్‌ఓ ఇన్స్పెక్టర్ వి.హనుమంత్ కు సన్మానం

- సన్మానించిన తుర్కల రేపాక సర్పంచ్ బండ శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఏనుతుల భాస్కర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 24:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ వి.హనుమంత్ ను పోలీసు స్టేషన్లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించిన టి రేపాక గ్రామ సర్పంచ్ బండ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏనుతుల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు



ఒకటవ వార్డు మెంబర్ బండ వెంకటేష్,గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు పిల్లమర్రి జానయ్య,ఇందిరమ్మ కమిటీ మెంబర్ కట్కూరు పద్మారెడ్డి, గూడూరు వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతం అయిన ఐఏఎల్ న్యాయవాదుల తరగతులు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి:** ఐఏఎల్ (ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ) ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం పట్టణం లో వేదిక పంక్షన్ హాల్ లో ఐఏఎల్ ఖమ్మం జిల్లా మరియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన న్యాయవాదుల శిక్షణా తరగతులు ముఖ్య అతిథిగా గా గౌరవ నందిపల్లి ఆనంద్ రావు గారు హాజరైనారు. ఈకార్యక్రమంలో బార్ కౌన్సిల్ లో పోటీ చేస్తున్న దుస్సా జనార్ధన్ , పోట్ల మాదవరావు, షేక్. లతీఫ్, ఒరుగంటి శేషగిరిరావు, జి. వి. లక్ష్మి నారాయణ, పి. పట్టాభి, శరత్ బాబు, ఎస్. పి. బాబు, ముమ్మడి సతీష్, రామాంజనేయులు, ఆర్. నారాయణ స్వామి, మందా రెడ్డయ్య, మల్లికార్జున రావు సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# సైబర్ నేరలపై అవగాహన

**పోర్టల్ విడుదల చేసిన డీఎస్పీ సూర్యనారాయణ, సీఐ వెంకటేశ్వర్లు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలో గ్రామాలలోని ప్రజలకు నేరాల గురించి అవగాహన సంబంధించిన వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. కాటారం ఎస్డీపీవో కార్యాలయంలో డీఎస్పీ సూర్యనారాయణ, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా వాలంటరి ఇంటిగ్రెటెడ్ డెవలప్మెంట్ సొసైట్ సహకారంతో కాటారం సబ్ డివిజన్ లోని గ్రామాలలో ఉన్న ప్రజలకు సైబర్ క్రైమ్ మరియు డిజిటల్ అరెస్ట్ లకు సంబందించిన అవగాహన కల్పించడానికి పోస్టర్ని ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాణ మట్లాడుతూ, అనుమానస్పద కాల్స్, ఓటీపీలు చెప్పకూడదని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా సైబర్ బారిన పడినవారు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. ఇట్టి పోస్టర్లు మరియు కరపత్రాలను పోలీస్ మరియు వాలెంటరీ ఇంటిగ్రెటెడ్ డెవలమెంట్ గృకమాలలో ఉన్న ప్రజలకి పంచడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు గారు,వాలెంటరీ ఇంటిగ్రెటెడ్ డెవలమెంట్ సిఎఫ్ ఎల్ కౌన్సిలర్లు రాజేష్, శ్రీనివాస్, సురేష్, హరికృష్ణ పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఆగిన ఉన్న రోడ్డు పనులను పునః ప్రారంభింపజేసిన సర్పంచ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) జనవరి 24:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మెయిన్ రోడ్డు నుండి మార్కెట్ యార్డు వరకు మంజూరైన రోడ్డు పనులు నిలిపివేయడం వల్ల ప్రయాణికులు అదేవిధంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురై ప్రమాదాలకు జరిగిన సంఘటనలను గమనించిన ఆత్మకూరు(ఎం)గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ రోడ్డు కాంట్రాక్టర్ ని పిలిపించి మాట్లాడి ఇన్ని రోజులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆగిపోయిన రోడ్డు నిర్మాణ పనులను మళ్లీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్ అఖిలపక్షం నాయకులు, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ సర్పంచ్, జడ్పిటిసి, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, కోరే బిక్షపతి, రచ్చ గోవర్ధన్,మజ్జిగ నరసయ్య,ఎలిమినేటి ఎలేందర్, నాతి బిక్షపతిగౌడ్,నాతి మల్లికార్జున్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.



# సకాలంలో స్పందిస్తే ప్రాణాపాయం ముప్పు ఉండదు

**వాస్కులర్ మరియు ప్లాస్టిక్ సర్జరీలతో రోగి ప్రాణాలను కాపాడిన మలక్‌పేట్ యశోదా హాస్పిటల్ వైద్యబృందం**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అకస్మాత్తుగా జరిగే ప్రమాదాలు చాలా సార్లు సాధారణ గాయాలుగా కనిపిస్తాయి. కానీ కొన్ని సందర్భాల్లో అవే గాయాలు రక్తప్రవాహాన్ని ఆపేసి, ప్రాణాపాయకరమైన పరిస్థితులకు దారితీస్తాయి. అటువంటి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఒకటి అక్యూట్ లింబ్ ఇస్కీమియా అంటే రక్తనాళం మూసుకుపోవడం వల్ల చేతి లేదా కాలి భాగానికి రక్తప్రవాహం ఆగిపోవడం. ఇది తక్షణమే చికిత్స చేయకపోతే ఆ అవయవం పనితీరు కోల్పోవడం లేదా ప్రాణాపాయం సంభవించవచ్చు. ఇటువంటి అత్యవసర పరిస్థితిలో యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్‌లోని వాస్కులర్ మరియు ప్లాస్టిక్ సర్జరీ వైద్య బృందం సకాలంలో స్పందించి కీలక నిర్ణయాలు తీసుకుంది. తక్షణ నిర్ధారణ.. అత్యవసర శస్త్రచికిత్సల ద్వారా, ప్రమాదంలో చిక్కుకున్న 56 ఏళ్ల రోగి ప్రాణాలను కాపాడగలిగింది. వివరాల్లోకి వెళ్తే.. జంగయ్య జాజాల(56)అనే వ్యక్తి 11/10/2025 న మధ్యాహ్నం 2:30 గంటలకు గ్లాస్ కట్టింగ్ మెషిన్ వల్ల కుడి చేతికి తీవ్రమైన గాయం పొందారు. స్థానిక ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స తీసుకున్న తర్వాత, రక్తప్రవాహం ఆగిపోవడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టమై, యశోదా హాస్పిటల్, మలక్‌పేట్ కి రిఫర్ చేశారు. పరీక్షల్లో కుడి బ్రాకియల్ ఆర్టరీలో రక్తప్రవాహం ఆగిపోయినట్లు తేలింది. అలాగే కుడి చేతి మృదుల కణజాలం తీవ్రంగా దెబ్బతింది. కండరాలు బయటకు కనిపించే స్థితి వచ్చింది. రోగి పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారింది. రోగి ప్రాణాలను కాపాడేందుకు వాస్కులర్ మరియు ప్లాస్టిక్ సర్జరీ బృందాలు కలిసి అత్యవసర శస్త్రచికిత్సలు నిర్వహించాయి. ఇది అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయకరమైన కేసు. రోగి చేతిలో రక్తప్రవాహం పూర్తిగా ఆగిపోయింది, అలాగే సాఫ్ట్ టిష్యూ తీవ్రంగా దెబ్బతింది. సకాలంలో చేసిన వాస్కులర్ బైపాస్ మరియు ప్లాస్టిక్ సర్జరీలతో రక్తప్రవాహాన్ని పునరుద్ధరించి, చేతి పనితీరును కాపాడగలిగాం.. డా. రంజిత్ కుమార్ ఆనందసు, కన్సల్టెంట్ వాస్కులర్ అండ్ ఎండోవాస్కులర్ సర్జన్, యశోదా హాస్పిటల్, మలక్‌పేట్. డా. ఎం.వి. చంద్రమౌళి, కన్సల్టెంట్ ప్లాస్టిక్ సర్జన్,యశోదా హాస్పిటల్, మలక్‌పేట్ శస్త్రచికిత్స అనంతరం రోగిని ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో జాగ్రత్తగా పర్యవేక్షించారు. రక్తప్రవాహం సక్రమంగా పునరుద్ధరించబడింది, చేతి మృదువైన కండరాలు, కణజాలాన్ని పునరుద్ధరించేందుకు చేసిన సాఫ్ట్ టిష్యూ గ్రాఫ్టింగ్ విజయవంతమయ్యింది. రోగి పరిస్థితి స్థిరంగా ఉండి, 16/10/2025న ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారు. ఇంట్లో సాధారణ ఆహారం తీసుకోవాలని, సూచించిన మందులు (యాంటీ బయెటిక్స్, యాంటీ కాగ్యులెంట్స్, స్టాటిన్లు, ఐరన్ సప్లిమెంట్లు) క్రమం తప్పకుండా వాడాలని, ఒక వారం తర్వాత ఔట్ పేషెంట్ విభాగానికి వచ్చి పరీక్ష చేయించుకోవాలని వైద్యులు సూచించారు. ఈ కేసు ద్వారా యశోదా హాస్పిటల్, మలక్‌పేట్‌లో అందుబాటులో ఉన్న అత్యాధునిక వాస్కులర్ మరియు ప్లాస్టిక్ సర్జరీ సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, మరియు తక్షణ అత్యవసర సేవల సామర్థ్యం స్పష్టమవుతుంది. సకాలంలో నిర్ధారణ, వేగవంతమైన నిర్ణయం, మరియు నిపుణులైన వైద్యుల శస్త్రచికిత్సల ద్వారా రోగి ప్రాణాలను కాపాడగలిగారు. అత్యాధునిక వాస్కులర్ సర్జరీ మౌలిక సదుపాయాలు, ఆధునిక న్యూరో/వాస్కులర్ ఇమేజింగ్ సాంకేతికత, అనుభవజ్ఞులైన అత్యవసర శస్త్రచికిత్స వైద్య బృందాలు మరియు 24/7 క్రిటికల్ కేర్ సేవలు మలక్ పేట యశోదా హాస్పిటల్ తో పాటుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న మిగతా యశోదా ఆసుపత్రి శాఖలన్నింటిలోనూ అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఇవి అత్యంత క్లిష్టమైన మరియు ప్రాణాపాయకరమైన వాస్కులర్, ప్లాస్టిక్ సర్జరీ అత్యవసర పరిస్థితులను కూడా సమర్థవంతంగా నిర్వహించేందుకు సహాయపడుతున్నాయని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మలక్‌పేట్, హైదరాబాద్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకుందాం:సీఐ జీ.మన్మధ కుమార్







**చౌటుప్పల్.జనవరి 24. క్రైమ్ మిర్రర్:** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అరైవ్-అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చౌటుప్పల్ సీఐ జీ.మన్మధ కుమార్ తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అరైవ్.. అలైవ్ - 2026 కార్యక్రమంలో భాగంగా శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు భద్రత,హెల్మెట్, డ్రంక్ అండ్ డ్రైవ్ లపై సీఐ జి.మన్మధ కుమార్ వాహనదారులకు పోలీస్ సిబ్బందితో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు.రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్ల వాహనదారులు తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న దృష్ట్యా ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను విధిగా పాటించాలని వారికి సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు తప్పక సీటు బెల్టు ధరించాలన్నారు. అతివేగంగా,మద్యం సేవించి,వాహనం నడిపేటప్పుడు మొబైల్ లో మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని వాహనదారులకు సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, అతివేగం,అజాగ్రత్త, వాహన నిర్వహణ లోపం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**-ట్రినిటీ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన...**

అంతర్జాతీయ విద్యా దినోత్సవం, రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శనివారం స్థానిక పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో తంగడపల్లి చౌరస్తా, వలిగొండ చౌరస్తా, గాంధీ పార్క్, బస్టాండ్ జాతీయ రహదారి ల వద్ద వాహనదారులకు సీఐ జి మన్మధ కుమార్, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రణీత రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఎస్ఐ యాదగిరి, ఎస్సై ఉపేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ లతో కలిసి విద్యార్థులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించాలని వాహనదారులకు చాక్లెట్లు, పుష్పాలు అందజేసి అవగాహనను కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలని వాహనదారులను విద్యార్థులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదగిరి,ఎస్ఐ ఉపేందర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, ట్రినిటీ పాఠశాల చైర్మన్ కె వి బి కృష్ణరావు, విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

# యూరియా కోసం మునుగోడు లో ధర్నా

తహశీల్దార్, ఏవో లకు వినతి పత్రం అందజేత



రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బండమీది యాదయ్య, మందుల పాండు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాలు,సతీష్ కుమార్,ఈదులకంటి కైలాస్,దుబ్బ వెంకన్న ముంత నరసింహ బైరుగొండ వెంకన్న కురుమర్తి ముత్తయ్య,కట్కూరి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** యూరియా యాప్ ను పూర్తిగా రద్దు చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజ రామచంద్రం అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ రైతు సంఘం ఆధ్వర్యములో రైతులతో కలిసి ధర్నా నిర్వహించి,తాసిల్దార్ ,ఏవో లకు మెమోరాండం అందజేశారు. గురిజ రామచంద్రం మాట్లాడుతూ.. ఫర్టిలైజర్.వికాస్ యోజన. యాప్.తీసుకురావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాలలో స్మార్ట్ ఫోన్లు లేకపోవడం దానితోపాటు సాంకేతిక సమస్యతో యూరియాను సరి అయిన సమయంలో పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .యాప్ లో తలెత్తిన సమస్యలపై ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాని పరిస్థితులు ఏర్పడ్డాయని,ప్రభుత్వం గతం మాదిరిగానే సొసైటీల ద్వారా మరియు. ఫర్టిలైజర్ షాపులలో యూరియాను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.రైతులకు యూరియా అందుబాటులో లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు ఇప్పటికైనా యూరియాను ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బొలుగురి నరసింహ, తెలంగాణ రాష్ట్ర

# చేనేత ఐక్య వేదిక గొల్లపెల్లి మండల అధ్యక్షులుగా పెద్దూరి కుమారస్వామి..!



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ చేనేత ఐక్య వేదిక గొల్లపల్లి మండల అధ్యక్షులుగా రంగధామునిపల్లె గ్రామానికి చెందిన పెద్దూరి కుమారస్వామి ఏకగ్రీవంగా నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జగిత్యాల రూరల్‌లో జరిగిన కార్యక్రమంలో, చేనేత ఐక్యవేదిక రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు గాజుల గంగ మల్లేశం చేతుల మీదుగా కుమారస్వామికి నియామక పత్రాన్ని అందజేశారు. నియామక పత్రాన్ని స్వీకరించిన అనంతరం పెద్దూరి కుమారస్వామి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించినందుకు సంతోషం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఐక్యత కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా అధ్యక్షుడు సిరిసిల్ల సురేష్ గారికి, మరియు నియామక పత్రం అందజేసిన గాజుల గంగ మల్లేశం గారికి ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు లక్ష్మీనారాయణ, మల్లేశం, జలంధర్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కలిసివచ్చే పార్టీలతో పోటీ: గోశిక కరుణాకర్

**చౌటుప్పల్.జనవరి 24. క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో కలిసివచ్చే లౌకిక శక్తులతో కలిసి మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో, సిపిఎం పార్టీ కలిసి పోటీ చేస్తుందని సిపిఐ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ పిలుపునిచ్చారు. శనివారం అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి భవనం నందు మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఎం పార్టీ మున్సిపల్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజల మధ్యన ఉండి, స్థానిక సమస్యలు తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పనిచేసే కమ్యూనిస్టు పార్టీ సభ్యులను ఆదరించాలని ఆయన కోరారు. గతంలో చిన్న గ్రామ పంచాయతీగా ఉన్నటువంటి చౌటుప్పల ప్రాంతం ఈనాడు జిల్లాలోని అధిక జనాభాతో సరైన వసతులు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తంగేడుపల్లి రోడ్డులో గల నాగులకుంటను సుందరీ కరణ చేయుట,గాంధీ పార్కును అభివృద్ధి చేయడం, చౌటుప్పల్ పెద్ద చెరువును సుందరీకరణ చేయడం, ఇండోర్ స్టేడియాన్ని పూర్తి చేయడం, కొండూరు రోడ్డును అభివృద్ధి చేయడం, వలిగొండ రోడ్డును డబల్ రోడ్డు గా తీర్చిదిద్దడం, చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాలను ఏర్పాటుకై అనునిత్యం సిపిఎం పార్టీ పోరాటాలు చేస్తుందని గుర్తు చేశారు. చౌటుప్పల మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి సిపిఎం పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు.గతంలో సిపిఎం పార్టీ కౌన్సిలర్లు, అవార్డుల్లో అభివృద్ధికై నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, మాజీ సిపిఎం పార్టీ ఫ్లోర్ లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు బత్తుల దాసు, ఆకుల ధర్మయ్య ,ఉస్మా గుల శ్రీనివాస్ ,పర్ని ధర్మారెడ్డి, బొడ్డు అంజిరెడ్డి, బాతరాజు దశరథ, తూర్పునూరి మల్లేశం, గుణమోని ఐలయ్య, చికూర్ ఈదయ, చింతకింది పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, సిలివేరు జంగయ్య,దాసరి ప్రకాష్, పాల్గొన్నారు.





## రాజ్యసభ ఎంపీ ని కలిసిన మాజీ సర్పంచ్ ఎల్ ఎన్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్):** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర జన్మదినం సందర్భంగా శనివారం సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నరసింహారెడ్డి హైదరాబాదులోని ఎంపీ నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పూలమాలలు శాలువాలతో సత్కరించారు. కడ్తాల్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేష్, పర్వత కుమార్ యాదవ్,క్యామ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పేదలకు అండ కళ్యాణ లక్ష్మి

చెరుకూర్ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి(వెల్దండ):** పేదింటి ఆడబిడ్డలకు వరప్రదాయిని కళ్యాణ లక్ష్మి పథకమని చేర్కూర్ గ్రామ సర్పంచ్ బచ్చల కూర శ్రీనివాస్ అన్నారు. శనివారం గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ కళ్యాణ లక్ష్మి లబ్దిదారులకు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి భీమయ్య గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మైసయ్య,ఉప సర్పంచ్ కొండలు,బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎండి అలీలుద్దీన్,వార్డ్ మెంబర్ పురుగుల లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా ఈసీసీఈ డే కార్యక్రమం



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** బాలల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నూతనకల్ మండల కేంద్రము లోని అంగన్వాడీ కేంద్రంలో ఎర్లీ చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం వివిధ విద్యా,వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. చిత్రలేఖనం, పాటలు, నృత్యాలు, అక్షరాలు,సంఖ్యల పరిచయం వంటి కార్యక్రమాల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉప సర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి మాట్లాడుతూ..ఆటల ద్వారా నేర్చుకునే విధానం పిల్లల మేధస్సు, శారీరక,మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. చిన్నారుల భవిష్యత్‌కు పునాది వేసే దశలో ఈసీసీఈ విద్య ఎంతో కీలకమని అన్నారు. ఈనాటి కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ సూర్యకళ, టీచర్ నకెరకంటి సరిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ (భారత ప్రభుత్వ సంస్థ) ఆధ్వర్యంలో మహిళలకు బ్యూటీషన్ ఉచిత శిక్షణ

శ్రీయాస్ బ్యూటీ అకాడమీ బోయిన్‌పల్లిలో ప్రారంభం



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** భారత ప్రభుత్వానికి చెందిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శ్రీయాస్ బ్యూటీ అకాడమీ బోయిన్‌పల్లిలో ఉచిత బేసిక్ బ్యూటీషియన్ కోర్సులు నిర్వహిస్తున్నట్లు అకాడమీ సీఈవో శ్రీలత శ్రావణ్ కుమార్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్స్ ద్వారా మొత్తం 25 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించబడుతుందని, కోర్సు వ్యవధి ఒక నెల కాగా, శిక్షణ పూర్తయిన అనంతరం అభ్యర్థులకు ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం అందజేస్తారని తెలియజేశారు. 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల వారు దరఖాస్తుకు అర్హులన్నారు. కనీస విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణత అవసరం అన్నారు. దరఖాస్తు సమయంలో రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా సమర్పించాలని కోరారు. ఈ కోర్సు కోసం రెండు బ్యాచ్ లు నిర్వహించబడుతున్నాయని చెప్పారు. మొదటి బ్యాచ్ ఫిబ్రవరి 9న, రెండవ బ్యాచ్ ఫిబ్రవరి 18న ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. సీట్లు పరిమితంగా ఉన్నందున అర్హులైన మహిళలు త్వరగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9989610703 నెంబర్ కు ఫోన్ చేసి సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

# 13వ వార్డు కౌన్సిలర్‌గా పోటీకి సిద్ధం: మహమ్మద్ ఏజాస్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** గతంలో 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ వచ్చే పురపాలక ఎన్నికల నేపథ్యంలో స్థానిక రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. బిఆర్ఎస్ పార్టీలో సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు, శంకర్ పల్లి వాస్తవ్యులు మహమ్మద్ ఏజాస్ తాను ఈ దఫా 13వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా పోటీ చేయబోతున్నట్లు ప్రకటించి ఎన్నికల నగారా మోగించారు. శుక్రవారం వార్డు పరిధిలోని ముఖ్య అనుచరులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలతో చర్చించిన ఆయన తన కార్యాచరణను వివరించారు.

### అనుభవమే నా పెట్టుబడి

ఈ సందర్భంగా మహమ్మద్ ఏజాస్ మాట్లాడుతూ.. గతంలో 13వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేసి ఓడిపోవడం జరిగిందని, అదేవిధంగా పనిచేసిన అనుభవం ఉందని, ఆ సమయంలో వార్డులో మౌలిక వసతుల కల్పనకు ఎంతో కృషి చేశానని గుర్తు చేశారు. అప్పటి నుండి నేటి వరకు ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. 13వ వార్డు ప్రజలు తనపై ఉంచిన



నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, కౌన్సిలర్‌గా ఎన్నికైతే వార్డును మున్సిపాలిటీలోనే అగ్రగామిగా నిలుపుతానని హామీ ఇచ్చారు.పార్టీ విధేయుడిగా ఉన్న తనకు పార్టీ టికెట్ కేటాయిస్తే, బిఆర్ఎస్ పార్టీ తరపున భారీ మెజారిటీతో విజయం సాధించి నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను అని ధీమా వ్యక్తం చేశారు.

### ప్రజా సేవయే పరమావధి

పదవుల కంటే ప్రజల క్షేమమే తనకు ముఖ్యమని, 13వ వార్డు ప్రజల గొంతుకగా కౌన్సిల్ హాల్‌లో వినిపించడమే తన లక్ష్యమని ఏజాస్ పేర్కొన్నారు. మురుగునీటి సమస్య, రోడ్లు, వీధి దీపాల వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల సంపూర్ణ మద్దతు తనకు ఉందని ఆయన ప్రకటించారు.

# బాలికలే భవిష్యత్ దీపికలు

ఆడపిల్ల ఒక కుటుంబానికి ప్రేరణ, సమాజానికి శక్తి ,దేశానికి ఆశయదీపం

రాపోలు నవీన్ కుమార్

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** బాలికలే భవిష్యత్ దీపికలు అని ఆడపిల్ల ఒక కుటుంబానికి ప్రేరణ, సమాజానికి శక్తి దేశానికి ఆశయదీపం అని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు.నేరేడుచర్ల మండల కేంద్రం పత్తెపురం గ్రామ పంచాయతీ పరిధిలోనీ ప్రాథమిక పాఠశాల నందు జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా చిన్నారులకు అరే శ్రీకాంత్ సౌజన్యం తో స్కూల్ బ్యాగుల పంపిణి ముఖ్య అతిధిగా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్, ఎంపీటీ నాగరాజు సర్పంచ్ కొనుగంటి సుజిత రెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నవీన్ కుమార్ మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ భవిష్యత్తును నిర్మించడంలో బాలికల పాత్ర వెలకట్టలేనిదనీ ఒక ఆడపిల్ల చదువుకుంటే, ఒక కుటుంబమే కాకుండా ఒక సమాజం, దానితోపాటు ఒక దేశం మొత్తం విజ్ఞానంతో వెలుగుతుంది ఆడపిల్ల ఒక కుటుంబానికి



ప్రేరణ, సమాజానికి శక్తి, దేశానికి ఆశయదీపం ఆడబిడ్డల ప్రతిభను, సామర్థ్యాన్ని గౌరవించుకుందాం.వారి కలల్ని గౌరవించడమే సమాజాన్ని ముందుకు తీసుకెళ్లడమే బాలికల అభివృద్ధి దేశ ప్రగతి ప్రతీ ఆడపిల్ల కలలు నిజమయ్యే సమాజాన్ని నిర్మించాలని అని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో యువజన నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్ ,సామాజిక కార్యకర్త తకెళ్ళ నాగార్జున ,జింకల భాస్కర్ ,షేక్ నాగుల్ మీరా ,మాజీ సర్పంచ్ మచ్చ పాపులు స్కూల్ ప్రిన్సిపాల్ దొండపాటి జ్యోతి తేజస్విని అంగన్వాడీ టీచర్ చింతకుంట్ల సుమతి తదితరులు పాల్గొన్నారు.

# ఐతరాజు సోమయ్య కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పెదనెమిల గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఐతరాజు మధు తండ్రి ఐతరాజు సోమయ్య ఇటీవల మరణించిచారు.శనివారం మృతుని దశదిన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొత్తతండా గ్రామ



సర్పంచ్ బానోత్ శ్రీను నాయక్, దిర్శనపల్లి సర్పంచ్ పాండవుల లింగయ్య,మాజీ సర్పంచ్ పురం వెంకటయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మస్నపురం వెంకన్న, చిప్పలపెల్లి సందీప్,యాస సోమిరెడ్డి,గుండగాని రమేష్ ,గుర్రం వెంకన్న కతదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ దినపత్రిక 'జనంసాక్షి' క్యాలెండర్ ఆవిష్కరణ

ఆవిష్కరించిన సర్పంచ్ హసీన అక్బర్ ఖాన్

**క్రైమ్ మిర్రర్, మహాదేవపూర్ ప్రతినిధి:** ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక జనం సాక్షిని స్థానిక సర్పంచ్ హసినబానో అక్బర్ ఖాన్ అన్నారు. శనివారం రోజున మహదేవపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో స్థానిక సర్పంచ్ హసీనా భాను అక్బర్ ఖాన్ చేతుల మీదుగా జనం సాక్షి 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈసందర్భగా సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ పాత్రికేయులకు పాఠకులకు పత్రిక యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక జనం సాక్షిని జనం సాక్షి పత్రిక అంచలంచెలుగా ప్రజల్లోకి తీసుకు వెళుతుందని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ అనేక సమస్యలను వెలికితీయడంలో జనం సాక్షి పత్రిక ముందుండాలని ప్రభుత్వం దృష్టికి ప్రజల సమస్యలను తీసుకెళ్లాలని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు రాజిరెడ్డి. తూటిచర్ల దుర్గయ్య, బాపు, సుశాంత్. శేఖర్ మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భానో అక్బర్ ఖాన్ ఉప సర్పంచ్ శ్రీజ, వార్డు సభ్యులు ఆస్రారార్ ఖురేష్ గడ్డం స్వామి. మోహినుద్దీన్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గట్టయ్య, మెసినేని రవిచందర్ గడ్డం శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి కల్పన పాల్గొన్నారు.

# అంగన్వాడిలో చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ

ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ

**చౌటుప్పల్.జనవరి 24. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శనివారం సర్పంచ్ జువ్వి నర్సింహ్మ తన చేతులు మీదుగా చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. అనంతరం అంగన్వాడీలో అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. అంగన్వాడి కేంద్రానికి గర్భిణీ స్త్రీలు,చిన్నారులు ఎంతమంది హాజరవుతున్నారని అడిగి తెలుసుకున్నారు.వారికి అందిస్తున్న భోజనం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జువ్వి నర్సింహ్మ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహార లోపం అధిగమించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనాన్ని అందిస్తుందన్నారు. అంగన్వాడీల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణీలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రాచకొండ భార్గవ్,గునుగంటి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, అంగన్వాడి పారిజాత తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలకు సిద్ధం కండి

**ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్**



**సూర్యాపేట, జనవరి 24(క్రైమ్ మిర్రర్):** మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం , ప్రైవేటీకరణ , కార్పొరేటీకరణ, కమర్షియలైజేషన్ విధానాలను తూచా తప్పకుండా అమలు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను ఆ ధనిక వర్గాలు కార్మికుల శ్రమను దోచుకోవడానికి విధానాల రూపకల్పన చేశారని ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాస్ అన్నారు. మోడీ ప్రభుత్వం ఏప్రిల్ నుండి అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్ తక్షణమే రద్దు చేయాలని సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలో ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యాలయం నుండి గాంధీ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన సభ నిర్వహించారు. ఈ సభకు ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కామల నవీన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జనార్ధన్ పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్భర్ లో భాగంగా కార్మిక వర్గానికి కొత్త హక్కులు కల్పిస్తూ లేబర్ కోడ్స్ ను తీసుకొస్తున్నామని ఏదో అద్భుతం జరుగుతుందని, ప్రత్యక్ష నియమాకాలు పెరుగుతాయని చెప్పడం పచ్చి బూటకమని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనదని ఈ కోడ్ లు శాపంగా మారాయని అన్నారు. మనిషి మృతిచెందితే ఏ విధంగానైతే నలుగురు పాడే మోస్తారు అదే పద్ధతిలో నాలుగు లేబర్ కోడ్ లు కూడా కార్మిక వర్గ హక్కులను పాడే మోసే విధంగానే ఉన్నాయని వర్ణించారు. కార్మికుల కనీస వేతనాలు, మౌలిక సదుపాయాలు, యూనియన్ పెట్టుకుని అవకాశం, సమ్మె చేసే హక్కు క్రమంగా ఎగిరిపోయి ప్రశ్నార్ధకంగా మారబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్మినెంట్ విధానాలకు తిలోదకాలిచ్చి ఫిక్స్ టర్మ్ ఎంప్లాయిమెంట్ పేరుతో కార్మికుల కనీస హక్కులను హరించనున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ ఇన్స్పెక్టర్ లను స్పెసిలేటర్ గా ప్రకటిస్తూ వారికి ఉన్న అధికారులను తొలగించి కీలుబొమ్మలుగా మార్చారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని ఈ కోర్టులో చేర్చి వారి సంక్షేమ పథకాలను క్రమంగా ఎత్తివేసే ఆలోచనకు పూనుకున్నారని దుయ్యబట్టారు అసంఘటితరంగా కార్మికులైన ఆటో మోటార్, హమాలీ తదితర వర్కర్లకు వారి సామాజిక భద్రత గురించి ఈ కోడ్ లలో చేర్చకపోవడం తీవ్ర అన్యాయమని అన్నారు. ఐ ఎల్ ఓ, ఆక్రాయిడ్ ఫార్ముల నివేదికను పెట్టి పట్టించుకోకుండా రోజుకు 178 రూపాయల కూలీని నిర్ణయిస్తూ ఇది కార్మిక వర్గానికి సరిపోతుందని చెప్పడం అంటే పచ్చి మోసమని అన్నారు. కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కును, కనీస వేతనాల కోసం యాజమాన్యాల దగ్గర బారసారాలు చేసే హక్కు, మౌలిక సదుపాయాల కోసం కొట్లాడే హక్కును నిరాకరించడం అంటే క్రమంగా ఆధునిక కట్టు బానిసలుగా కార్మిక వర్గాన్ని మార్చే ప్రయత్నమేనని అన్నారు. ఎన్నో పోరాటాలు చేసి 8 గంటల పని విధానాన్ని సాధించుకుంటే నేడు మోడీ ప్రభుత్వం 10 నుండి 12 గంటల వరకు పని భారం మోపుతూ కుబేర్లకు దాసోహం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ కుబేరుల చెప్పు చేతుల్లో మోడీ కొనసాగుతూ ఇలాంటి దుర్మార్గమైన విధానాలను అమలు చేయడం కార్మిక వర్గానికి చాలా ప్రమాదకరంగా మారిందని దుయ్యబట్టారు. ఫిబ్రవరి 12న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి వి. నరసింహా రావు, బిఓసి రాష్ట్ర కమిటీ సభ్యులు కామల్ల శ్రీను, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి సామ నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు కుమార్, దుర్గాప్రసాద్, నాగెళ్లి రాంనర్సయ్య, కలింగం, యాదగిరి, కిరణ్, మరికంటి సైదులు, సంజీవ, సుదర్శన్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన డాక్టర్ యామిని శ్రుతి

**స్వంత ఖర్చులతో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు**

**గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు**

**సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్**

**భువనగిరి,జనవరి24(క్రైమ్ మిర్రర్):** భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో గ్రామ ప్రజల ఆరోగ్య సమస్యలకు అందుబాటులో ఒక ఆరోగ్య కేంద్రం ఉండాలన్న ఆలోచనతో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ జిల్లా వైద్యాధికారులను సంప్రదించి వారి స్వంత ఖర్చులతో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరము పేరిట ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. అట్టి ఆరోగ్య కేంద్రం మన గ్రామపంచాయతి ఆవరణలోని పాత గ్రామ పంచాయతీ భవనం ఖాళీగా నిరూపయోగంగా ఉండడంతో ఆరోగ్య కేంద్రానికి అవసరమయ్యే విధంగా మరమ్మతులు చేయించి ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి ఆరోగ్య కేంద్రాన్ని భువనగిరి మండల వైద్యాధికారిని డాక్టర్ యామిని శ్రుతి చేతుల మీదుగా ప్రారంభించారు . గ్రామ ప్రజల సౌకర్యార్థం బొల్లెపల్లి వైద్య బృందం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని వారి వారి ఆరోగ్య సమస్యల గురించి వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను తీసుకున్నారు. ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ దంపతులను గ్రామ ప్రజలు అభినందించారు . ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ తాజ్ పూర్ గ్రామ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ఏకైక లక్ష్యంతో ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . విద్య , వైద్యం ఉచితంగా అందిన రోజే ప్రజలు సంతోషంగా ఉంటారని అన్నారు . గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నానని ప్రతి రాజకీయాలకు అతీతంగా సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ , గ్రామపంచాయతి పాలకవర్గం, సిబ్బంది,గ్రామ పెద్దలు, యువత, అంగన్వాడీ, ఆశ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో గెలుపొందిన నేతాజీ యువజన మండలి ఎన్వైఎం-ఎ,ఎన్వైఎం-బి జట్లు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం), జనవరి 24:** ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో భాగంగా ఆలేరు అసెంబ్లీ స్థాయి కబడ్డీ పోటీలు ఆత్మకూరు(ఎం)హైస్కూల్ గ్రౌండ్ ఆవరణలో నేతాజీ యువజన మండలి సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో నేతాజీ యువజన మండలి జట్లు ప్రథమ ద్వితీయ స్థానాలలో నిలిచాయి. ప్రథమ స్థానంలో నిలిచిన ఎన్వైఎం-ఎ జట్టుకు 50000/-(యాబై వేల రూపాయలు),ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు 25000/-(ఇరవై ఐదువేల రూపాయలు)నగదు ప్రోత్సాహం ఫిబ్రవరి 3వ తేదీన భువనగిరిలో ఇవ్వడం జరుగుతుంది. గెలుపొందిన క్రీడాకారులని అధ్యక్ష కార్యదర్శులు, మాజీ అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు అభినందించడం జరిగింది.

# రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ చే ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్.జనవరి 24. క్రైమ్ మిర్రర్:** రాజు స్మారక ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో చౌటుప్పల్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెంది అంగవైకల్యంతో బాధపడుతున్న ఊదరి రమణకు, జై కేసారం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాసుల బిల నరహరి లకి 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని శనివారం ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండి ఖయ్యూం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేదలకు ఎల్లప్పుడు అండగా రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్ట్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ఆర్గనైజేషన్ సెక్రటరీ నల్ల నర్సింహ, సురుకంటి వెంకటరెడ్డి,గ్రామశాఖ అధ్యక్షులు సురుకంటి చిన్న వెంకటరెడ్డి,ఊదరి యాదయ్య,తూర్పునూరి ఈశ్వర్ గౌడ్, బొమ్మిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సురకంటి భగవంతు రెడ్డి, బొమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఊదరి వంశీ, ఉదరి రాకేష్, ముత్తయ్య పాల్గొన్నారు.

